అక్షర విజేత
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
కావలెను
విజేత చానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి - 04 సంచిక - 317 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శుక్రవారం 27 సెప్టెంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 వెల రూ. 6/-

## జగన్ పర్యటనపై
# సర్వత్రా ఉత్కంఠ

**- డిక్లరేషన్ ఇచ్చాకనే రావాలన్న బిజెపి**
**- ఇవోను కలిసి వినతిపత్రం అందచేత**



**తిరుపతి అక్షర విజేత,**
పాప ప్రక్షాళన అంటూ తిరుమలలో శ్రీవారి దర్శనం చేసుకునేందుకు జగన్ వెళ్లాలని నిర్ణయించారు. ఇరవై ఏడో తేదీన సాయంత్రమే ఆయన తిరుమలకు చేరుకుని ఇరవై ఎనిమి దో తేదీన ఉదయం శ్రీవారిని దర్శించుకుంటారని వైసీపీ నేతలు ప్రకటించారు. అయితే జగన్ డిక్లరేషన్ ఇచ్చి దర్శనానికి వెళ్లాలని బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. జగన్ తిరుమలకు వచ్చినప్పుడు డిక్లరేషన్ ఇచ్చేలా ఒత్తిడి చేస్తామని బీజేపీ నేతలు, హిందూ సంస్థల కార్యకర్తలు పెద్ద ఎత్తున తిరుమల వచ్చేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ మేరకు బిజెపి నేతలు ఇవోను కలిసి వినతిపత్రం సమర్పించారు. మరోవైపు హైదరాబాద్ ఎంపీ స్థానానికి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన మాధవీలత అనుచరులతో కలిసి స్వామి వారి భజన చేసుకుంటూ వందే భారత్ ఎక్స్ ప్రెస్ లో తిరుపతికి వెళ్లారు. జగన్ మోహన్ రెడ్డి చేసిన పాపానికి అందరూ స్వామికి వారికి ప్రాయశ్చిత్తం చేసుకోవాల్సిందేని.. తనతో పాటు రావాలని పిలుపునిచ్చారు. మరో వైపు తిరుపతి బీజేపీ నేతలు జగన్ డిక్లరేషన్ ఇస్తేనే కొండపైకి రానివ్వాలని టీటీడీ అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. కొద్ది రోజుల కిందట తాడేపల్లిలోని జగన్ ఇంటి వద్ద బీజేవైఎం నేతలు హడావుడి చేశారు. జగన్ ఇంటిపైకి కాషాయ రంగు చల్లారు. జగన్ ఆ సమయంలో ఇంట్లో లేరు . బెంగళూరులో ఉన్నారు. లడ్డూ కల్తీ వివాదంలో జగన్ పై హిందూ సంఘాలు ఆగ్రహంతో ఉన్నాయి.

## జనసేనలో చేరిన
# బాలినేని, సామినేని

**- కండువా కప్పి ఆహ్వానించిన పవన్ కళ్యాణ్**



2లో


**అక్షర విజేత, అమరావతి,**
వైసీపీకి ఇప్పటికే రాజీనామా చేసిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి సహా మాజీ ఎమ్మెల్యేలు సామినేని ఉదయభాను, కిలారు రోశయ్యలు జనసేనలో చేరారు. మంగళగిరి జనసేన ప్రధాన కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీ కండువా కప్పి నాయకులను స్వాగతం పలికారు. ఈ ముగ్గురితో పాటు వైసీపీ కీలక నాయకులు జనసేన పార్టీలో చేరారు. విజయనగరం జిల్లాకు చెందిన వైసీపీ నాయకులు అవనపు విక్రమ్, అవనపు భావన, ప్రకాశం జిల్లాకు చెందిన యాదాల అశోక్ బాబు, నాగులుప్పలపాడు జడ్పీటీసీ యాదాల రత్నభారతి పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన కండువా కప్పుకున్నారు. కీలక నేతలు ఒకేసారి జనసేనలో చేరడంతో ఆ పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద సందడి వాతావరణం నెలకొంది. వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న వేళ.. కీలక నాయకులంతా వైసీపీని వీడి ఇతర పార్టీల్లో చేరుతున్నారు. ముఖ్యంగా బాలినేని శ్రీనివాసరెడ్డి, కిలారు రోశయ్య, సామినేని ఉదయభాను వైసీపీ ప్రభుత్వంలో కీలకంగా పనిచేశారు. బాలినేని మంత్రిగానూ పనిచేశారు. వైసీపీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డితో బాలినేనికి

## పేర్ని నాని
# నివాసం వద్ద ఉద్రిక్తత




**మచిలీపట్నం, అక్షర విజేత,**
వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నాని నివాసం వద్ద ఉద్రిక్తత నెలకొంది. బుధవారం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై పేర్ని నాని అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఇందుకు నిరసనగా గురువారం మచిలీపట్నంలోని ఆయన నివాసం వద్ద జనసేన నేతలు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. పవన్ కల్యాణ్‌కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈక్రమంలో వైకాపా కార్యకర్తలు అక్కడికి చేరుకున్నారు. ఇరువర్గాల ఆందోళనతో పోలీసులు భారీగా మోహరించారు. జనసేన, వైకాపా కార్యకర్తల నినాదాలతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఆందోళన చేస్తున్న జనసేన కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. పేర్ని కిట్టు, వైకాపా కార్యకర్తలను వెనక్కి పంపారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉడత ఊపులకు భయపడేది లేదని మాజీ ఎమ్మెల్యే పేర్ని నాని హెచ్చరించారు. పవన్‌కు ఒక సిద్దాంతం లేదని, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. పోలీసులు ఇలాగే ఊరుకుంటే బందరులో హింసా రాజకీయాలు మొదలవుతాయని హెచ్చరించారు.

## జగన్ తిరుమల రాకపై
# స్వామిజీల ఆగ్రహం




**తిరుపతి అక్షర విజేత,**
తిరుమల లడ్డూ వివాదంలో ఆరోపణలు, విమర్శలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈనెల 28న తిరుపతికి వెళ్లనున్నట్లు వైసీపీ వర్గాలు చెబుతు న్నాయి. ఈ క్రమంలో తిరుమలలో పలువురు స్వాము లు నిరసనకు దిగారు. మరోమారు తిరుమలను అపవిత్రం కానివ్వమని అన్నారు. ఏ మొహం పెట్టుకొని జగన్ తిరుమలకు వస్తున్నారని

2

# జగన్ తప్పిదాలను నిలదీయండి

**- పేర్నినానికి మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరిక**




**విజయవాడ,సెప్టెంబర్26(ఆర్ఎన్ఎ):**
తిరుమల లడ్డూ వివాదంపై మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్నినాని చేసిన వ్యాఖ్యలపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర విమర్శలు గుప్పించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. పేర్నినానిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కలుగులో ఉన్న ఎలుకలు మళ్లీ బయటకి వచ్చాయంటూ వ్యాఖ్యలు చేశారు. రవాణా శాఖ మంత్రిగా పని చేసి బందరు బస్టాండ్ అభివృద్ధి చేయలేదన్నారు. ఇప్పుడు పిచ్చి పిచ్చిగా వాగుతున్నారని.. పళ్లు రాలిపోతాయంటూ హెచ్చరించారు.మొన్న గుడివాడలో కొట్టినా నీకు సిగ్గు రాలేదా. ఈసారి బందరు ప్రజలే నిన్ను తరమి కొడతారు. కలియుగదైవం వెంకటేశ్వర స్వామి మీద విశ్వాసం లేని వ్యక్తి జగన్ . అతన్ని వెనుకేసుకు రావడానికి నీకు సిగ్గు, బుద్ధి ఉందా. వెంకటేశ్వర స్వామిపై విశ్వాసం ఉంటే సతీసమేతంగా ఇవ్వాల్సిన పట్టు వస్త్రాలను గడిచిన ఐదేళ్లలో ఒక్కసారైనా ఇచ్చారా.. మీ నాయకుడి దగ్గరకు వెళ్లి ముందు చొక్కా పట్టుకుని అడుగు. ఇంకోసారి నోటికొచ్చినట్లు వాగితే ... నోరు మూసుకునేలా

2

# జగన్ తిరుమల రాకపై బాలినేని, సామినేని

**అక్షర విజేత, అమరావతి,**

బంధుత్వం ఉంది. అయినప్పటికీ వైసీపీ అధ్యక్షుడి తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్న బాలినేని ఆ పార్టీని కాదని జనసేనలో చేరినట్లు తెలుస్తోంది.బాలినేని, కిలారు, సామినేని బాటలోనే మరికొందరు నాయకులు పయనించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. మరో వారం రోజుల్లో కీలక నేతలు జగన్‌కు గుడ్‌బై చెప్పి జనసేనలో చేరే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రాజీనామా చేసిన నాయకులు సైతం టీడీపీ, జనసేనలో చేరతారంటూ ప్రచారం జరుగుతోంది. పార్టీని వీడుతున్న వారిని బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నప్పటికీ ఫలితం లేనట్లు తెలుస్తోంది. ముఖ్యంగా జగన్ వైఖరి నచ్చకపోవడంతోనే వీళ్లంతా పార్టీని వీడుతున్నారనే చర్చ జోరుగా సాగుతోంది. కీలక నాయకులు పార్టీని వీడటంతో క్షేత్రస్థాయిలో కేడర్ సైతం జనసేనలోకి వెళ్లేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ముఖ్యంగా కీలక నేతల అనుచరులు మొదట పార్టీలో చేరుతుండగా.. దశలవారీ ద్వితీయ శ్రేణి నాయకులను పార్టీలోకి తీసుకురానున్నట్లు చర్చ జరుగుతోంది. జనసేనలో వైసీపీ కీలక నాయకుల చేరిక నేపథ్యంలో మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద సందడి వాతావరణం నెలకొంది. బాలినేని శ్రీనివాస రెడ్డి, సామినేని ఉదయభాను, కిలారు రోశయ్యతో పాటు వారి అనుచరులు భారీ సంఖ్యలో పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. పార్టీ కార్యాలయం నిర్మాణ పనుల కారణంగా ఒక్కో నాయకుడి వెంట లోపలకు నలుగురిని మాత్రమే అనుమతించారు. భారీగా కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చిన తరుణంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

తిరుపతి లడ్డూను వాసన చూసి వదిలేయకుండా నిండు విశ్వాసంతో తిరుపతి లడ్డూను తినాలని అన్నారు. పాప పరిహారార్ధం తప్పు చేసిన జగన్మోహన్ రెడ్డిని స్వామివారు తిరుపతికి పిలిచి నందుకు సంతోషిస్తున్నట్లు తెలిపారు. తిరుపతి లడ్డూ ప్రసాదాన్ని అందరితో కలిసి స్వీకరించామన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత తిరుపతి లడ్డూ స్వచ్ఛమైన నేతితో చాలా అద్భుతంగా తయారుచేశారని చెప్పారు. భక్తులు లడ్డూ ప్రసాదంపై ఎటువంటి అపోహలు పడవలసిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలోని అన్ని హిందూ దేవాలయాల్లో ఎటువంటి దోషాలు జరగకుండా హిందూ మనోభావాలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని రఘురామకృష్ణం రాజు పేర్కొన్నారు. తిరుమల లడ్డూ పవిత్రతకు భంగం వాటిల్లేలా చేసిన వైసీపీ తప్పును కప్పిపుచ్చుకునేందుకు కొత్త డ్రామాలకు తెరతీసింది. మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ ఇందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. రాజకీయాల్లోకి దేవుడ్ని లాగడమే కాకుండా తిరుమల ప్రతిష్టను సీఎం చంద్రబాబు దెబ్బతీశారని ఆరోపిస్తూ, పాపప్రక్షాళన పేరుతో జగన్ డ్రామాలు షురూ చేశారు. ఈనెల 28న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని దేవాలయాల్లో పూజల్లో పాల్గొనాలని వైసీపీ నేతలు, కార్యకర్తలకు బుధవారం ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు.

## జగన్ తప్పిదాలను నిలదీయండి

బుద్ధి చెబుతాం' అంటూ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో హెచ్చరించారు. తిరుమల లడ్డు తయారీలో ఉపయోగించే ఆవు నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని... అలాంటి ప్రసాదాలు భక్తులకు పంచారని అసత్య ప్రచారం చేశారని మాజీ మంత్రి పేర్నినాని అన్నారు. తిరుమల, తిరుపతి పవిత్రతను, లడ్డు ప్రసాదాన్ని దుర్మార్గంగా రాజకీయాలకు వాడుకున్నారని మండిపడ్డారు. పవిత్ర దేవాలయాన్ని, ప్రపంచ వ్యాప్తంగా ఆరాధ్య దైవం అయిన భక్తుల మనోభావాల్ని దెబ్బతీసేలా సీఎం చంద్రబాబు రాజకీయంగా వాడుకున్నారని విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై మంత్రి మండిపడ్డారు. ఇకముందు జాగ్రత్తగా మాట్లాడాలని అన్నారు.

## కోటనందూరు గ్రామంలో స్వంత నిధులతో డ్రైనేజీ పూడిక ను తీయించిన... కృష్ణారావు

**కాకినాడ జిల్లా, అక్షర విజేత,**



కోటనందూరు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు వెలగా వెంకట కృష్ణారావు తెలుగుదేశం పార్టీలో చేరినప్పటి నుండి గ్రామ సమస్యలపై దృష్టి సారించారు. కోటనందూరు గ్రామంలో కొన్ని డ్రైనేజీలు పూడ్చుకు పోవడంతో ఈ వర్షాకాలంలో ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులను చూసి తన స్వంత నిధులతో ఈరోజు(గురువారం) పూడికలు తీయించారు. ఈ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు కృష్ణారావును అభినందించారు.

## మండల ఎంపిడిఓ గా భానుప్రసాద్



**రామసముద్రం.సెప్టెంబర్ 26 అక్షర విజేత.**

రామసముద్రం మండల ఎంపిడిఓ భానుప్రసాద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఇతను ఇంతవరకు మదనపల్లె ఎంపిడిఓ గా ఉంటూ రామసముద్రం మండలం లో ఇంచార్జ్ ఎంపిడిఓ గా బాధ్యతలు నిర్వర్తిస్తు ఉండేవారు.కాగా గురువారం మదనపల్లె నుండి రామసముద్రం కు బదిలీ అయ్యి ఎంపిడిఓ గా బాధ్యతలు చేపట్టారు.

# జగన్ తిరుమల రాకపై స్వామిజీల అగ్రహం

అగ్రహం వ్యక్తం చేశారు.గో బ్యాక్ జగన్ అంటూ గురువారం అలిపిరి వద్ద శ్రీనివాస ఆనంద స్వామిజీతో పాటు పలువురు స్వాములు ఆందోళనకు చేపట్టారు. గో బ్యాక్ క్రిస్టియన్ జగన్ అంటూ ప్లే కార్డ్స్‌తో నినాదాలు చేశారు.ముఖ్యమంత్రిగా ఉన్న ఐదు సంవత్సరాలు భార్యతో వచ్చి పట్టువస్త్రాలు సమర్పించని జగన్ ఇప్పుడు ఎందుకు తిరుమలకు వస్తున్నారని ప్రశ్నించారు. ఎన్నో ఆలయాలపై దాడి జరిగినప్పుడు నోరు మెదపని జగన్ ఇప్పుడు ప్రెస్‌మీట్ ఎందుకు పెట్టారని నిలదీశారు. జగన్ తిరుమల పర్యటనను అడ్డుకుంటామని స్వాములు స్పష్టం చేశారు. తమపైన ఆయన వాహనాలు ఎక్కించుకొని తిరుమలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. జగన్ పర్యటన సమయంలో లా అండ్ ఆర్డర్ సమస్య ఉత్పన్నమైతే జగనే బాధ్యత వహించాల్సి వస్తుందని స్వాములు హెచ్చరించారు. మరోవైపు తిరుమలకు జగన్ వచ్చే రోజే అంటే ఈనెల 28న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని దేవాలయాల్లో పూజల్లో పాల్గొనాలని వైసీపీ నేతలు, కార్యకర్తలకు జగన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. 'తిరుమల పవిత్రతను, స్వామివారి ప్రసాదం విశిష్టతను, వేంకటేశ్వరస్వామి వైభవాన్ని, టీటీడీ పేరు ప్రఖ్యాతులను, స్వామివారి ప్రసాదమైన లడ్డూ పవిత్రతను,రాజకీయ దుర్బుద్ధితో, కావాలని అబద్దాలాడి, జంతువుల కొవ్వుతో కల్తీ జరగనిది జరిగినట్టుగా, ఆ కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్టుగా సీఎం చంద్రబాబు అసత్య ప్రచారం చేశారు. తిరుమలను, తిరుమల లడ్డూను, వేంకటేశ్వరస్వామి విశిష్టతను అపవిత్రం చేశారు.

చంద్రబాబు చేసిన ఈ పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆలయాల్లో సెప్టెంబరు 28న పూజల్లో పాల్గొనాలని వైయస్సార్‌సీపీ పిలుపునిస్తోంది' అని జగన్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అలాగే మాజీ సీఎం వైఎస్ జగన్ ఈనెల 28న తిరుపతికి వచ్చి అలిపిరి నడక దారిలో తిరుమల చేరుకుని 29న శ్రీవారిని దర్శించుకుంటారని సమాచారం

# ఈ.వీ.ఎం.ల భద్రతకు పటిష్ట చర్యలు...

### - జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్...

### - ముమ్మిడివరంలో ఈవీఎం గోదాముల పరిశీలన...

**అక్షరవిజేత,ముమ్మిడివరం:**



ముమ్మిడివరం జిల్లా కలెక్టర్ ఆర్, మహేష్ కుమార్ ముమ్మిడివరం ఎయిమ్స్ కళాశాల వీవీప్యాట్లఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ( ఈవీఎంలు), గోదాముల భద్రతకై పటిష్ట చర్యలు సంబంధిత అధికారుల ను ఆదేశించారు. మూడో అంతస్తులో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు,వి.వి ప్యాట్లను భద్రపరిచిన గోదా మును గురువారం కలెక్టర్ మహేష్ కుమార్ రెవెన్యూ, ఎన్నికలు, అగ్నిమాపక శాఖల శాఖ అధికారులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో కలిసి పరిశీ లించారు. గోదాముల తాళాల సీళ్ళను పరిశీలించి అనంతరం గోదామును తనిఖీ చేశారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న అన్ని చర్యలను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గ నిర్దేశాల మేరకు ప్రతి త్రైమాసికానికి సంబం ధించి ఈవీఎం, వీవీ ప్యాట్ల గోదామును గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో క్షుణ్ణంగా పరిశీ లించడం జరుగుతుందని, ఈ మేరకు సమగ్ర నివేదికను పంపిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుంచి వడ్డి నాగేశ్వరరావు, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటే శ్వర్లు, సెక్షన్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, ముమ్మిడివరం తహసిల్దార్ ఎం.వి.సుబ్బలక్ష్మి, ఆర్.ఐ పి. శ్రీనివాస్ తదిత రులు పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వము కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యురాలు దివ్య

**అక్షర విజేత కోటనందూరు.**

మండల టీడీపీ అధ్యక్షుడు చొక్కా అప్పారావు అధ్యక్షతన మండలంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో.సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి ఎమ్మెల్యే యనమల దివ్య శృంగవృక్షం,ఎల్లయ్య పేట,అద్దరిపేట,గొల్ల ముసలయ్యపేట పంచాయితీలో సుడిగాలి పర్యటన గురువారం చేసారు.తొలుత శృంగవృక్షం చేరుకున్న ఎమ్మెల్యే యనమల దివ్య కు ప్రజలు ఘన స్వాగతం పలికారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఇంటింటికీ వెళ్ళి ఎమ్మెల్యే కూటమి ప్రభుత్వం వందరోజుల పాలనలో సాధించిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు.తొండంగిజడ్పీ హైస్కూల్ విద్యార్థులతో కొద్ది సేపు ముచ్చటించిన ఎమ్మెల్యే యనమల దివ్య తొండంగి మండలం నుంచి ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, చెస్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకుజిల్లా తెలుగు యువత సెక్రటరీ స్పాన్సర్ చేసిన జెర్సీలు పంపిణీ చేశారు.ఈగ్రామంలో జరిగిన కార్యక్రమంలో దూలం అప్పారావు,పప్పల సుబ్బారావు,బొబ్బాది నర్సింహమూర్తి ,కొరుప్రోలు నూకరాజు,ఉంద్రాసపు గంగాధర్,నేపా కృష్ణ , సుంకర చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.అద్దరిపేట్లో ఎజ్జల రమణ, ముత్తి రమణ, బైలపల్లి సతీష్ ముత్తి తాతారావు మెరుగ సత్తిబాబు, ధోని అప్పలరాజు, సింగిరి రమణ, చేపల సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యనమల దివ్య సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి హాజరయ్యారు. ఎల్లయ్య పేటలో జిల్లా మత్స్య కార సంఘం అద్యక్షుడు కోడా వెంకటరమణ, కోడా అప్పలరాజు,జగన్నాథం, చొక్కా రాజు ఆధ్వర్యంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. అనంతరం సర్పంచ్ తాటిపర్తి శ్రీనివాస్ అధ్యక్షతన గొల్ల ముసలయ్య పేట లో జరిగిన ఇది




మంచి ప్రభుత్వం కార్యక్రమానికి జనం పోటెత్తారు. ఎమ్మెల్యే యనమల దివ్య కు అఖండ స్వాగతం పలికిన ప్రజలు ప్రజా సమస్యల పరిష్కారానికి అలుపెరగని కృషి చేస్తున్న ఎమ్మెల్యే దివ్య ను కొనియాడారు.

# మలకపల్లిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం




**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం కొవ్వూరు గ్రామంలో గురువారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 వంద రోజుల్లో ప్రజా సంక్షేమ లక్ష్యంగా పనిచేశారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే విధంగా కూటమి ప్రభుత్వ పరిపాలన సాగుతోందని. పేదవాడుకి 5 రూపాయలకే కడుపునిండా భోజనం పెట్టాలని ఉద్దేశంతో. కూటమి ప్రభుత్వం రాగానే పేదలను దృష్టిలో పెట్టుకుని చెప్పిన మాట ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా అన్నక్యాంటీన్లను రీఓపెన్ చేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం రాగానే ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు చేయడం జరిగింది. కొవ్వూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు అన్నీ విధాలా కృషి చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ లు నిర్వహించిన ఎస్సై

**రామసముద్రం.సెప్టెంబర్ 26 అక్షర విజేత.**



మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద గురువారం సాయంత్రం ఎస్ఐ సి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేపట్టారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు తనిఖీ చేసి డ్రైవింగ్ లైసెన్స్, బండి రికార్డు లేని వాహనాదారులకు జరిమానా విధించారు. ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా బండి రికార్డులు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. నియోజవర్గ పరిధిలో ఎలాంటి అక్రమ కార్యక్రమాలకు తావు ఉండరాదని.......

## నియోజవర్గ పరిధిలో ఎలాంటి అక్రమ కార్యక్రమాలకు తావు ఉండరాదని

### టిడిపి పాలిటి బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు

**అక్షర విజేత కోటనందూరు.**



తుని నియోజకవర్గ పరిధిలో ఎలాంటి అక్రమ కార్యక్రమాలకు తావు ఉండరాదని శాసన మండలిలో సభా పక్ష నేత యనమల రామకృష్ణుడు పోలీసులయంత్రాంగానికి స్పష్టం చేశారు.ప్రభుత్వ అనుమతులు గాని లైసెన్సులు లేకుండా ఎలాంటి వ్యాపారాలు చేసినా వాటిని కట్టడి చేయాల్సిన బాధ్యత పోలీసు అధికారులదేనని ఆయన పేర్కొన్నారు.జాతీయ రహదారిని ఆనుకుని కొంతమంది అక్రమ వ్యాపా రాలు చేస్తున్న విషయం యనమల దృష్టికి రావడంతో ఆయన తీవ్రంగా స్పందించారు.యనమల ఆదేశాల మేరకు పోలీసులు శాఖ ఆగమేఘాలపై విస్తృత తనిఖీలు చేశారు.అయితే తుని నియోజకవర్గ పరిధిలో అక్రమ వ్యాపారం ఛాయలు కనిపించలేదు.అయినప్పటికీ నిరంతరం తనిఖీలు నిర్వహించి అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని యనమల ఆదేశించారు.

# శారీరక శ్రమతో వ్యాధులను అదుపులో ఉంచుకోవచ్చు

# ఎస్సై వి సుబ్రహ్మణ్యం



**అక్షర విజేత, దేవరపల్లి**

గ్రామీణ ప్రాంత ప్రజలకు గుండె జబ్బులు పై అవగాహన కల్పించడం అభినందనీయం అని దేవరపల్లి ఎస్సై వి సుబ్రహ్మణ్యం అన్నారు. గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామంలో సుమంత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో గురువారం గుండె సంబంధిత వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని డాక్టర్ సుమంత్ కడియం ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవరపల్లి ఎస్సై వి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటుచేసే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శారీరక శ్రమ, మానసిక ఒత్తిడి, దీర్ఘకాలిక వ్యాధులను అదుపులో ఉంచుకుంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు సుమంత్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయమన్న రు. వ్యాధులు బారిన పడకుండా ముందస్తు. వైద్యులు సలహా పాటిస్తే ఆరోగ్యకరమైన జీవనాన్ని సాగించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గన్ని మని హరికృష్ణ, పరిమి కృష్ణ, తెలుగుదేశం నాయకులు సుబ్బారావు,, ఉప్పులూరు రామారావు, జనసేన నాయకులు కంబాల సత్తిబాబు, సుమంత్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కడియం సుమంత్,. భూపతి రాజు ఏవో. డి ఆనంద్ ప్రసాద్, వైద్యులు, గ్రామ ప్రముఖులు, సిబ్బంది, స్కూల్ విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా నిమ్మలపాటి వీధి లో భారీ అన్న సమారాధన

## 4,000 మంది భక్తులు పాల్గొన్నారు





**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలు ముగింపు పురస్కరించుకుని నిమ్మలపాటి వీధిలో గురువారం ఉత్సవ నిర్వాహ కమిటీ, దాతల ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్న సమారాధన కార్యక్రమానికి దేవరపల్లి గ్రామంలోని పుర ప్రముఖులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులు సుమారుగా నాలుగు వేలమంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు, దాతల సహాయ సహకారాలు తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని ఆలయ కమిటీ సభ్యులు ఆకుల దుర్గారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఆకుల దుర్గారావు, కల్లేపల్లి సత్యనారాయణ, కవల రాంబాబు, ఆకుల సత్యనారాయణ, కవల గణపతి, బొమ్మిడి గోవింద్, అంకిసాని వెంకటేశ్వరరావు, సిద్ధ బోస్, కుప్పాల రామారావు, సిద్దా సత్యనారాయణ, తదితర కమిటీ సభ్యులు, పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గుండె ఆరోగ్యంగా ఉండాలంటే మానసిక ఒత్తిడి, అలవాట్లకు దూరంగా ఉండాలి

# డాక్టర్ సుమంత్ కడియం

# సుమంత్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ వైద్యులు సూచన



**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి సుమంత్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ నందు గురువారం వరల్డ్ హార్ట్ డే పురస్కరించుకుని ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమంత్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సుమంత్ కడియం మాట్లాడుతూ. గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ప్రజలు మానసిక వత్తిడిని. తగ్గించుకుని శరీరానికి సరైన వ్యాయామాన్ని అందించాలన్నారు. క్రమబద్ధమైన శారీరక వ్యాయామం చేయాలని తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి సుమంత్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గుండె అవగాహన సదస్సులో డాక్టర్ సుమంత్ అన్నారు ఆయన మాట్లాడుతూ చిన్నపాటి రోగాలను కూడా గుండె సంబంధిత వ్యాధులుగా భావించి విపరీతమైన మందులు వాడడం వల్ల ఇబ్బందులకు గురై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని. వారికి అవగాహన కల్పించడం కోసమే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు.ముఖ్యంగా మధ్యపానం ధూమపానం వంటి చెడు అలవాట్లను నియంత్రించగలిగితే గుండె సంబంధిత రోగాలనుంచి బయటపడవచ్చని తెలియజేశారు....పల్లెప్రాంత ప్రజలు ఏమాత్రం చిన్న సమస్య వచ్చినా పట్టణ ప్రాంత హాస్పిటల్ కి వెళ్ళాలి అన్న అపోహలో కొంత సమయం వృదా చేసుకుని యిబ్బంది పడుతున్నారని అటువంటి వారికోసం సుమంత్ హాస్పిటల్ అందుబాటులో ఉంటుందని అన్నారు గోపాలపురం నియోజకవర్గం లోని దేవరపల్లి, గోపాలపురం, నల్లజర్ల మండలాలకు చెందిన సుమారు 70 మందికి గ్రామాల ప్రజలకు దేవరపల్లి సుమంత్ హాస్పిటల్ ఎప్పుడు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ప్రపంచ హార్ట్ డే పురస్కరించుకుని ముందుగానే ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 27 28 29 లో దేవరపల్లి సుమంత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని ఈ ప్రాంతాల ప్రజలు ఈ శిబిరాలను చేసుకోవాలని డాక్టర్ సుమంత్ కడియం కోరారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



**అక్షర విజేత, దేవరపల్లి** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం కొవ్వూరు మండలం నందమూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ టీడీపీ అధ్యక్షులు మద్దుకూరి వెంకటేశ్వరరావు తండ్రి వెంకట్రావు ఇటీవల స్వర్గస్తులైన నారు. వారి కుటుంబ సభ్యులను గురువారం.కలిసి పరామర్శించిన కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు , టుమెన్ కమిటీ మెంబర్స్, తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు

## దోమల నిర్మూలనకు ఇంటింటికి మలాథిన్ స్ప్రేయింగ్ - సబ్ యూనిట్ ఆఫీసర్ పెద్దిరాజు

**అక్షర విజేత / బుట్టాయిగూడెం .**

బుట్టాయిగూడెం మండలం కంసాలి కుంట గ్రామంలో మూడవసారి మలాథిన్ ద్రావణాన్ని పిచికారి చేయడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ యూనిట్ ఆఫీసర్ వి. పెద్దిరాజు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గ్రామాలలో కొన్నిచోట్ల నీరు నిలిచిపోవడం జరిగిందని , అందువలన దోమలు ఎక్కువగా పెరిగి మలేరియా, టైఫాయిడ్ మరియు డెంగ్యూ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలియజేశారు. దోమల నివారణకు మలాథిన్ ద్రావణాన్ని గ్రామంలోని ప్రతి ఇంటికి పిచికారి చేస్తున్నామని , దోమ తెరలను వాడాలని అన్నారు. మలాథిన్ ద్రావణం తమ ఇంటి వద్ద పిచికారి చేయవద్దని , ఆ ద్రావణం విపరీతమైన వాసన రావడం వలన తమకు వాంతులు మరియు వికారంగా ఉంటుందని కొందరు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కారణం గా కొన్ని ఇళ్ళకు పిచికారి చేయడం కుదరడం లేదని , బలవంతంగా వారి ఇళ్లలోకి వెళ్లి పిచికారి చేయలేము అని వ్యాఖ్యానించారు. ఇదే అదునుగా చూసుకొని కొందరు తమపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సిబ్బందితో కలిసి ప్రతిరోజు గ్రామాలలో మలాథిన్ ద్రావణాన్ని పిచికారి చేస్తున్నామని , ఇటువంటి చౌకబారు ఆరోపణలతో తమ సిబ్బందిని అగౌర పరచొద్దని ఆయన హితవు పలికారు. త్వరలోనే దోమతెరలను గ్రామాలలో ప్రతి ఇంటికి పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. దుర్గాప్రసాద్, జె .బాలాజీ, యు. రవీంద్ర, జె. వాసంతి మరియు మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.





## గుండె వ్యాధుల పై అవగాహన ర్యాలీ సుమంత్ మల్టీస్పెషల్టి హాస్పిటల్స్ డాక్టర్ సుమంత్ కడియం ఆధ్వర్యంలో

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామంలో ఉన్న సుమంత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం వివిధ గుండి సంబంధిత వ్యాధులపై స్కూల్ విద్యార్థులు చే గ్రామంలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. దేవరపల్లి హాస్పిటల్ నుండి గోపాలపురం మూడు రోడ్ల సెంటర్, దేవరపల్లి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మానసిక ఒత్తిడి తగ్గించుకోండి, ఆహారపు అలవాట్లు మార్చుకోండి అంటూ విద్యార్థులు విద్యార్థినిలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి తెలుగుదేశం నాయకులు గన్నీమని హరికృష్ణ, ఉప్పులూరు రాంబాబు, జనసేన నాయకులు కంబాల సత్తిబాబు, భూపతి రాజు విద్యాసంస్థల ఏవో డి ఆనంద్ ప్రసాద్, దేవరపల్లి ఎస్సై వి సుబ్రహ్మణ్యం, ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది, దేవరపల్లి బిహెచ్ఎస్సార్ అండ్ వివెల్ఎం డిగ్రీ ఇంటర్ కళాశాల విద్యార్థులు, శ్రీ హర్షవర్ధన ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు స్కూల్ ఉపాధ్యాయులు. ఈ ర్యాలీలో పాల్గొన్నారు.





## వర్షాకాలం దోమలకు పండగే సమరానికి సిద్ధం అవుతున్న దోమలదండు

# చికిత్స కంటే దోమల నివారణ ఉత్తమం

## వ్యాధులతో కుదేలవుతున్న పేద, మధ్య తరగతి కుటుంబాలు

**అక్షర విజేత,ప్యాపిలి:**
వర్షాకాలం వచ్చిందంటే మేమున్నామంటూ దోమలు హెచ్చరికలు జారి చేస్తుంటాయి. ఈ సీజన్ తో పాటు సీజనల్ వ్యాధులు కూడా స్వాగతం పలుకుతాయి. అందులో ముఖ్యంగా దోమల దండ యాత్ర ప్రారంభం అవుతుంది, చేతివేళ్లతో నలిపితే ఊపిరి పోయే దోమ మనిషి ఊపిరినే తీసేస్తుంది. కోడితే కొట్టుకొని పోయే చిన్న ప్రాణి అయిన దోమ మనిషి ప్రాణాన్ని గాల్లోకి కలిపేస్తుంది ఆడ, మగ, చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా అందరిని వణికించడానికి దోమలు సిద్దమవుతున్నాయి. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులను పూర్తిస్థాయిలో వ్ అరికట్ట లేకపోతు న్నారు. దోమలను నియంత్రించడంలో అధికార యంత్రాంగం విఫలం అవుతుంది. అంతేకాకుండా ప్రజలకు కూడా దోమల నివారణ చర్యల్లో భాగమైతే తప్ప ఈ సమస్య తలెత్తదు. దీనికి తోడు జాగ్రత్తలు ఎన్నో తీస్తున్న ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలలో చైతన్యాన్ని కల్పించాలని ప్రజా ప్రతినిధులనుండి అధికార గుణం వరకు చెప్పే మాటలు విఫలమై దోమలు వెక్కిరిస్తూనే ఉన్నాయి. చెట్టు అంత మనిషి ప్రాణాన్ని అమాంతం కదిలించేస్తుంది గ్రామీణ ప్రాంతాల్లో దోమల ప్రభావం ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. దోమల వలన అనారోగ్యానికి గురవుతున్న పేద మధ్యతరగతి కుటుంబాలు మంచానికి పరిమితమయ్యే పరిస్థితి దీనివల్ల పూట గడవడం కూడా. కష్టమవుతుంది. మరోవైపు వైద్య ఖర్చుల కోసం అప్పుల పాలు అవుతూ జీవితాన్ని ఏదోలా నెట్టుకొస్తున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయి . కుటుంబాల జీవన పరిస్థితులు దిగజారే ప్రభావం ఉంది ప్రభుత్వం ముందుగానే సరైన ప్రణాళికతో దోమలను అరికట్టే సీజనల్ వ్యాధులకు అడ్డు కట్ట వేయకపోతే ఎన్నో కుటుంబాలు కుదేలయ్యే పరిస్థితి ఉంది. ప్రస్తుతం మండల వ్యాప్తంగా వైరల్ ఫీవర్లు మొదలయ్యాయి, ఎక్కడ చూసినా ప్రజలు చిన్నారులు ఆసుపత్రులు చుట్టూ క్యూ కడుతున్నారు. వీళ్ళకు వేల డబ్బులు ఖర్చులు బరిస్తూ కాలం



వెళ్లా బుచ్చుతున్నారు. దోమలు మాత్రం రోజురోజుకు విజృం భిస్తున్నాయి. అధికారులు ఈమధ్య గ్రామ పంచాయతీలలో ఫాగింగ్ కూడా చేసిన దాఖలాలు లేవు. వర్షాకాలంలో ప్రజలను పట్టి పీడించడానికి పెద్ద ఎత్తున వ్యాధులు కూడా పొంచి ఉన్నాయి. ప్రజలకు అతిముప్పుగా మారేది డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు, దోమల కారణంగా వచ్చే ఈ వ్యాధుల బారిన పడకుండా అందరూ. ముందు జాగ్రత్త చర్యలు చేపట్టే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అధికారులు దోమల నివారణకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అవగాహన సదస్సులు నిర్వహించే ప్రయత్నాలు చేస్తే కొంతలో కొంతైనా దోమల నివారణకు దోహదపడతాయని పలువురు పేర్కొంటున్నారు. ఈ దిశగా అధికారులు అడుగులు వేసి మారుమూల గ్రామాల్లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో ఇతర ప్రభుత్వ శాఖ అధికారులు సిబ్బంది పంచాయతీ రెవెన్యూ శాఖలను సమన్వయం చేసుకొని పెద్ద ఎత్తున అవగాహన సదస్సులు నిర్వహించాలని ప్రజానీకం కోరుతున్నారు.

## చేనేత కార్మికులను ఆదుకోవాలి చేనేత శాఖ.మంత్రివర్యులు

## శ్రీమతి సవితమ్మ, సిపిఐ నాయకులు వినతిపత్రం

# అందజేత సీపీఐ కార్యదర్శి కోట్రేష్ మాట్లాడుతూ

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
రాయదుర్గం పట్టణంలో చేనేత కార్మికుల సమస్యలను తీర్చాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ. మరియు చేనేత శాఖ.మంత్రివర్యులు శ్రీమతి సబితమ్మ సీపీఐ పట్టణ కార్యదర్శి కోట్రేష్ వినతి పత్రం అందజేశారు చేనేత కార్మికుల కుటుంబాలు గతంలో 8000 వేలు పైచిలుకు కాలక్రమేణ చేనేత కార్మికులకు ప్రభుత్వ సహాయ సహకారాలు అందక. గతంలో ఒకపక్క పవర్లూమ్స్ వచ్చి. ఇంకోపక్క గార్మెంట్ పరిశ్రమ భారీగా విస్తరించి ప్రస్తుతం గవర్నమెంట్ పరిశ్రమ కూడా నిర్వీరమైంది. చేనేత కార్మికులు వారి వృత్తిని వదిలేసి ఇతర గార్మెంట్ మరియు. చిరు వ్యాపారం చేసుకుంటూ. కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగే పరిస్థితి వచ్చింది. అని తెలిపారు ప్రభుత్వ సబ్సిడీ లోన్లు .ఇన్సూరెన్స్ చేనేత ముడి సరుకులు పెరుగుదల రేషన్ అయిదున్నర వేల దాకా పెరిగిన పరిస్థితి అని తెలిపారు ఈ విధంగా అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్న పరిస్థితులు ప్రస్తుతం వేయి మొగ్గలు మాత్రమే నడుస్తున్న పరిస్థితి వారికి కూడా ప్రభుత్వ సహాయ సహకారాలు సరిగా అందకపోగా కుటుంబాలు అష్ట కష్టంగా జీవన కొనసాగుతున్నారని తెలిపారు గత ప్రభుత్వం కార్మికుల కుటుంబాలను పట్టించుకోకుండా కనీసం ఈ ప్రభుత్వంలో అయినా చేనేత కార్మికుల స్థితిగతుల గురించి ఆలోచన చేసి వారి ఎదుగుదలకు తోడ్పాటు ఇవ్వాలని అన్నీ విధాలుగా



ఆదుకొని వారికి సబ్సిడీ లోన్లు వచ్చేలాగా చూపాలని తెలిపారు వారు కుటుంబాలకు అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వం అండగా ఉండాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి రాయదుర్గం చేనేత కార్మికులు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో రాయదుర్గం మండల కార్యదర్శి దుర్గన్న. వ్యవసాయం కార్మిక తాలూకా అధ్యక్షులు నాగరాజు. ఏఐఎస్ఎఫ్ తాలూకా కోశాధికారి దినకర్. ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షుడు కుమార్. నాయక్. ఏఐఎస్ఎఫ్ తాలూకా ఉపా అధ్యక్షులు మాధవ్. తదితరులు పాల్గొన్నారు

## వరద బాధితులకు 1,50073 రూపాయలు ఆర్థిక సహాయం

## అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
రాయదుర్గం పట్టణంలోని విజయవాడ వరద బాధితులకు ఆర్థిక సహాయం రాయదుర్గం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సహాయ నిధి ప్రజల వద్ద నుండి 1,50073 రూపాయలు అందించారు. వసూలు చేసిన సహాయ నిధిని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శకుంతల రమాదేవి సెక్టర్ లీడర్లతో కలిసి అందజేశారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ, వరద బాధితులకు అండగా రాయదుర్గం ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడి వర్కర్లు సహాయ నిధిని అనంతపురం జిల్లా కమిటీ తరఫున రాష్ట్ర కమిటీ వారికి అందించారు. రాష్ట్ర కమిటీ తరఫున సీఎం సహాయనిధికి అందజేస్తామన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాయదుర్గం ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారి గోవిందమ్మ, మేరీ, రాధా మరియు సెక్టర్ లీడర్లు రాధిక, మెహ్రూన్, రుద్రమ్మ, లలితమ్మ, చంద్రకళ, అనురాధ ,రూప. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ మల్లికార్జున. తదితరులు పాల్గొన్నారు.



### జనసేన నాయకులకు పరామర్శ

### కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

### ఎన్డీఏ కూటమి నాయకులు



**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లాకొవ్వూరు నియోజకవర్గం చాగల్లు మండలం మార్కొండపాడు గ్రామం జనసేన పార్టీ అధ్యక్షులు బోడెం వీర వెంకట సుబ్రహ్మణ్యకి ఇటీవల జరిగిన ప్రమాదంలో తీవ్ర గాయాలు అయ్యాయి. వీరిని కొవ్వూరు.నియోజవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు చాగల్లు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాదెళ్ల శ్రీరామ్ చౌదరి ఆళ్ల హరి బాబు పరామర్శించి. యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వీరిని పరామర్శించిన వారిలోదమార్కొండపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు సుంకవల్లి రమేష్ , బండి శ్రీను పుసులూరి అనిల్ జనసేన నాయకులు ఉప్పులూరి చిరంజీవి పలువురు ఎన్డీఏ కూటమి నాయకులు ఉన్నారు.

### మాజీ జడ్పీ ఛైర్మన్ ను పరామర్శించిన చాగల్లు

## తెలుగుదేశం నాయకులు

**అక్షర విజేత, దేవరపల్లి**
ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు తండ్రి ముళ్ళపూడి వెంకటరత్నం ఇటీవల మృతి చెందారు చాగల్లు మండల తెలుగుదేశం నాయకులు గురువారం నల్లజర్లలోని ముళ్ళపూడి బాపిరాజు ని కొవ్వూరు నియోజకవర్గం చాగల్లు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాదేళ్ల శ్రీరామ్ చౌదరి, ఆళ్ల హరిబాబు కొవ్వూరు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మద్దిపట్ల సురేష్ ,కొడవటి రవి ఉనగట్ల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొల్లిన శివ నాగేంద్ర.దారవరం తెలుగుదేశం యువ నాయకులు బొడ్డు కేశవ. ముళ్ళపూడి బాపిరాజు కలిసి వారిని పరామర్శించడం జరిగింది.



## జగన్ ఏర్పాటు చేసిన సమావేశం

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
డి.హీరేహాళ్ మండలంలోని పార్టీ ఆవిర్భవించినప్పటి నుంచి కూడా నేటి వరకు నిరంతరం పేదల కార్మికుల రైతుల కోసం.సమస్యల కర్షకుల కోసం పనిచేస్తున్న పార్టీ ఏకైక పార్టీ సిపిఐ శాఖ కార్యదర్శులు మండల కార్యదర్శి పార్టీ నిర్మాణం చేయాలి అని గ్రామ సమస్యలు. గ్రామాల్లోని నీటి రోడ్లు గ్రామ పరిశుభ్రత. గ్రామంలోని పింఛన్లు ఇతర సమస్యలపై ప్రభుత్వం దృష్టి తీసుకెళ్తామని. ప్రజా వ్యతిరేక విధానాలను అదేవిధంగా ప్రస్తుత పరిస్థితుల్లో నిత్యావసర వస్తువులు ధరలు పెరిగిపోయాయని సామాన్య మధ్యతరగతి కుటుంబాలు జీవనం సాగించే పరిస్థితి లేదు అన్నారు చౌక దుకాణాల్లో కూడా 14 రకాల సరుకులు ఇవ్వాలని. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్లు ఇవ్వాలని ఈ శాఖ సమావేశం లో రాష్ట్ర ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో హిరేహాల్ మండల కార్యదర్శి. హనుమంతు.శాఖ కార్యదర్శి నాగిరెడ్డి.రైతు సంఘం నాయకులు తిప్పే స్వామి.సిపిఐ నాయకులు నరసింహులు. బొజ్జన్న. వెంకటేశులు.రామాంజి. పొన్నూరు స్వామి. హనుమంత్ రెడ్డి. విజయ్ తదితరులు పాల్గొన్నారు



## సమస్యలనుకు. పరిష్కారం చూపండి శాఖ.మంత్రివర్యులు శ్రీమతి సవితమ్మ

# ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేత



**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

రాయదుర్గం పట్టణంలోని కనబరిచిన సమస్యలను పరిష్కారం చూపాలని తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.శాఖ.మంత్రివర్యులు శ్రీమతి సవితమ్మ. ఎస్ఎఫ్ఐ అందజేసిన వినతిపత్రం రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్నటువంటి బీసీ సంక్షేమ వసతి గృహాల్లో కనీస సౌకర్యాలు,మౌలిక సదుపాయాలు మరియు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా గదులు లేకపోవడంతో వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు, విద్యార్థినిలు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారు. అన్నారు ప్రధానంగా రాయదుర్గం పట్టణం నందు గల జూనియర్, డిగ్రీ కళాశాలల బాలురవసతి గృహానికి సొంత భవనం మరియు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సరిపడా గదులు, మౌలిక వసతులు లేకపోవడంతో తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా ఈ వసతి గృహం ఉన్న ప్రాంతం లోతట్టు ప్రాంతం కావడంతో వర్షాకాలంలో వసతి గృహంలోకి నీరు రావడంతో వచ్చితిగృహంలో ఉన్న విద్యార్థులు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారు. అని తెలిపారు బాలికల జూనియర్, డిగ్రీ కళాశాల వసతి గృహానికి సైతం విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా భవనం మరియు భవనం నందు సరిపడే గదులు మరియు విద్యార్థులకు సరైన మౌలిక వసతులు లేకపోవడంతో హాస్టల్ నందు గల విద్యార్థినులు కూడా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు ముఖ్యంగా వసతి గృహం చుట్టూ కాంపౌండ్ వాళ్ళు నిర్మించాలి. గుమ్మగట్ట గుమ్మగట్ట మండలంలోని ఉన్నటువంటి గురుకుల పాఠశాల అనేక సంవత్సరాలనుండి పూర్తి కాకుండా అసంపూర్తిగా ఉన్నది, అని అన్నారు కళాశాల పూర్తికాక పోవడంతో కళాశాల నందు విద్యను అభ్యసించాల్సిన విద్యార్థునులు ఒక గోడౌన్ నందు ఉంటూ విద్యను అభ్యసించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అని తెలిపారు కావున తమరు స్పందించి ఈ గురుకుల పాఠశాల భవనం పూర్తి నిర్మాణం కొరకు కావలసిన నిధులను తక్షణమే మంజూరుకు చెయ్యాలని కోరారు ఎస్ఎఫ్ఐ విజ్ఞప్తి చేశారు కనేకల్ మండలంలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి. అన్నారు అదేవిధంగా కనేకల్ మండల కేంద్రంలో అర్ధాంతరంగా మూసివేసిన ఎస్సీ బాలికల వసతి గృహాన్ని పునః ప్రారంభించాలి. డి.హీరెహల్ మండల కేంద్రంలో జూనియర్ కళాశాలకు సొంత భవనం లేక ఆ కళాశాల నందు చదువుకుంటున్న విద్యార్థులు ఆరుబయట, చెట్ల కింద విద్యను చదువుకోవలసిన దుస్థితి ఏర్పడింది, కావున ఈ విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు తక్షణమే ఈ కళాశాలకు సొంత భవనాన్ని నిర్మించాలి, అదేవిధంగా ఈ మండల కేంద్రంలో ఉన్నటువంటి బీసీ బాలుర వసతి గృహానికి సొంత భవనం లేక అద్దె భవనంలో నడుపుతున్నారు. ఈ భవనం నందు సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారు. అన్నారు

కావున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పై తెలిపిన సమస్యలను తమరి దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. మా దృష్టికి తీసుకువచ్చిన ఈ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వలి గౌతమ్ అజయ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న కొవ్వూరు ఎమ్మెల్యే

# ముప్పిడి వెంకటేశ్వరరావు





**అక్షర విజేత, దేవరపల్లి** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామంలో గురువారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం సభలో పాల్గొన్న కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 100 రోజుల పరిపాలనలో సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా పరిపాలన సాగిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే విధంగా కూటమి ప్రభుత్వ పరిపాలన సాగుతోందని. పేదవాడు 5 రూపాయలకే కడుపునిండా భోజనం పెట్టాలని కూటమి ప్రభుత్వం రాగానే పేదలను దృష్టిలో పెట్టుకుని చెప్పిన మాట ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా అన్నక్యాంటీన్లను ప్రారంభించింది అన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు చేయడం జరిగింది. కొవ్వూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు అన్నీ విధాలా కృషి చేయడం జరుగుతుంది అన్నారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సామూహిక సీమంతం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారులు, కార్యకర్తలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ తోనే నడుస్తా వైసీపీని వీడను.మాజీమంత్రి

# దాడిశెట్టి రాజా

**అక్షర విజేత కోటనందూరు.**

జగన్ తోనే నడుస్తా వైసిపిని వీడే ప్రసక్తి లేదని మాజీ మంత్రి తుని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దాడిశెట్టి రాజా స్పష్టం చేశారు. ప్రింట్ మీడియా పత్రికలోనూ,సోషల్ మీడియాలో నేను(రాజా)జనసేన పార్టీలోకి చేరుతున్నట్లు వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. నన్ను ఇంతటి స్థాయిలోనికి తీసుకొచ్చిన నా అభిమానులును, కార్యకర్తలను, నాయకులను, మరిచిపోనని నన్ను ఎమ్మెల్యే గా మొదటిసారి గెలిపించినా పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ నన్ను ప్రోత్సహించారని, రెండవ సారి కూడా ఎమ్మెల్యేగా గెలిపించారని మంత్రి అవ్వడానికి నా కార్యకర్తలు, వైసిపి పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సపోర్ట్ ఉందని తెలియజేశారు. ప్రస్తుతం నేను హైదరాబాదులో ఉన్నానని ఆరోగ్యరీత్యా వైద్య పరీక్షలు చేయించుకొని తుని వచ్చిన వెంటనే అందర్నీ కలుస్తానని తెలిపారు.



## బాధిత నామినికి శ్రీరామ్ ఇన్సూరెన్స్ చెక్కు

# అందజేసిన ఎస్సై దుగ్గిరెడ్డి

**అక్షర విజేత బనగానపల్లె,**

నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణంలోని శ్రీరామ్ ఫైనాన్స్ నందు మండలంలోని పలుకూరు గ్రామానికి చెందిన పాండురంగడు అనే వ్యక్తి ద్విచక్ర వాహనాన్ని తీసుకోవడం జరిగింది. పాండురంగడు అనే వ్యక్తి విద్యుత్ షాక్ తగిలి మృతి చెందడం జరిగింది. సమాచారం తెలుసుకున్న శ్రీరామ్ ఫైనాన్స్ మరియు శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ వారు పాండురంగడు మృతికి సంబంధించిన సర్టిఫికెట్లను తీసుకొని ఇన్సూరెన్స్ కు అప్లై చేయడం జరిగింది. అందులో భాగంగా పాండురంగడు నామిని అయిన భార్య శిరీషకు ద్విచక్ర వాహనానికి సంబంధించిన లోన్ ను పూర్తిగా మాఫీ చేసి, అలాగే ఇంకా శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ద్వారా 7 లక్షల రూపాయల చెక్కు ను బనగానపల్లె ఎస్ఐ దుగ్గిరెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కస్టమర్ భార్య మాట్లాడుతూ.. నా భర్తకి ఇన్సూరెన్స్ గురించి పెద్దగా అవగాహన లేకపోయినా శ్రీరామ్ ఫైనాన్స్ వాళ్ళు అందించిన ఈ ఇన్సూరెన్స్ పాలసీ వల్ల ఇప్పుడు ఈ ఆర్థిక సాయం లభించడం మాకు ఎంతో ఉపయోగకరంగా ఉందని అన్నారు.ఎస్సై దుగ్గిరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించుకోవడం వల్ల ఏమైనా జరిగితే ఇన్సూరెన్స్ కంపెనీల నుండి తగిన భరోసా ఉంటుందని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ బ్రాంచ్ మేనేజర్ రఘురామి రెడ్డి, శివప్రసాద్ రెడ్డి, శ్రీరామ్ ఫైనాన్స్ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.




## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జనసేన పార్టీ

## నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డి గర్ల సువర్ణ రాజు

# జన సైనికులు

**అక్షర విజేత, దేవరపల్లి** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం మరెళ్ళమూడి గ్రామ జనసైనికుడు మల్లిపూడి శ్రీను కుమార్తె జన్మదిన వేడుకలకు గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు హాజరయ్యారు. అదే గ్రామంలో ఇటీవల కాలంలో జనసేన పార్టీలో చేరిన ప్రముఖ వ్యాపార వేత్త ప్రగడ శ్రీను ఇంటికి వెళ్లి సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మరెళ్ళమూడి గ్రామ అధ్యక్షులు సత్తి రామప్రభాకర్, నల్లజర్ల మండల అధ్యక్షులు చోడసాని బాపిరాజు , జనసేన జిల్లా ప్రోగ్రాం కమిటీ కోఆర్డినేటర్ కవులూరి సత్తిబాబు , సీనియర్ నాయకులు రుద్ర శ్రీను ,కిషోర్ , ఐటీ కో ఆర్డినేటర్ సత్య కిరణ్ , అచ్యుత సాయి , ప్రగడ రమేష్ , మల్లిపూడి మన్మదరావు , వీర మహిళ సెంథిల్ కుమారి పాల్గొన్నారు.





# టెక్స్ టైల్స్ పార్కు అభివృద్ధికి పెద్దపీట
# చేనేత జౌళి శాఖా మంత్రి వర్యులు శ్రీమతి సవితమ్మ
# ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు









**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

రాయదుర్గం మండలంలోని 74 ఉడేగోళం గ్రామంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుతో కలిసి టెక్స్ టైల్స్ పార్కును సందర్శించిన మంత్రి పూర్తి స్థాయి మౌలిక సదుపాయలు కల్పించి రాయదుర్గం టెక్స్ టైల్స్ పార్కును అభివృద్ధి చేయనున్నామని, టెక్స్ టైల్స్ పార్కులో ఖాళీగా ఉన్న ప్లాట్లను అర్హులకు కేటాయించనున్నామని రాష్ట్ర బీసి సంక్షేమం, ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం, చేనేత జౌళి శాఖా మంత్రి వర్యులు శ్రీమతి సవితమ్మ పేర్కొన్నారు. గురువారం రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు. టెక్స్ టైల్స్ పార్కును మంత్రి సందర్శించారు ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఎంపీగా ఉన్న సమయంలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు రెండు టెక్స్ టైల్స్ పార్కును మంజూరు చేయించారన్నారు. వాటిలో రాయదుర్గంలో ఒకటి, కానూరులో మరో పార్కును ప్రారంభించారన్నారు. రాయదుర్గంలో టెక్స్ టైల్స్ పార్కులో 2014-19 టీడీపీ ప్రభుత్వం హయాంలో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. 55 వరకు ప్లాట్లు నిర్మించామని, వాటిలోని ఎనిమిదింటిలో వ్యాపారాలు సైతం ప్రారంభమయ్యారన్నారు. గడిచిన 5 ఏళ్లలో జగన్ చేనేత పరిశ్రమను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కనీసం రాయదుర్గంలో ఉన్న టెక్స్ టైల్స్ పార్కును సందర్శించలేదన్నారు. ఈ పార్కులో ఉన్న ప్లాట్లను కొందరు అనర్హులకు ఇవ్వడం వల్ల వృథాగా పడి ఉన్నాయన్నారు. వాటిని అర్హులకు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ప్రస్తుతం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం గతంలో మాదిరిగానే చేనేత రంగానికి ప్రాముఖ్యత నిస్తోందన్నారు. అందులో భాగంగా త్వరలో నూతన టెక్స్ టైల్స్ పాలసీని కూడా తీసుకురానుందన్నారు. ఈ నేపథ్యంలో రాయదుర్గం టెక్స్ టైల్స్ పార్కును అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. పార్కులో నూతన పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహికులైన పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తున్నామన్నారు. మార్కెటింగ్ రంగంలో రోజు రోజుకూ చోటు చేసుకున్న మార్పులకనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ట్రెండ్ తగ్గట్లుగా మార్కెటింగ్ నైపుణ్యాలు పెంచేలా వ్యాపారులకు, తయారీదారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. రాయదుర్గంలో గార్మెంట్ పరిశ్రమలో వేలాది ఉపాధి పొందుతున్నారన్నారు. గార్మెంట్ పరిశ్రమ మరింత అభివృద్ధి చెందేలా చంద్రబాబు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రాయదుర్గం టెక్స్ టైల్స్ పార్కులో శిక్షణా కేంద్రం కూడా ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు బయ్యర్లు, సెల్లర్లతో సమావేశాలు రాయదుర్గంలో ఉన్న టెక్స్ టైల్స్ పార్కును ఎమ్మెల్యేతో కలిసి మంత్రి సవిత పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఉత్పత్తి అయ్యిన వస్త్రాలు త్వరితగతిన అమ్మకాలయ్యేలా తమ ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. టెక్స్ టైల్స్ పార్కుల దగ్గర గార్మెంట్స్ పరిశ్రమ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. వస్త్రాలకు మార్కెట్ సదుపాయం కలుగడమేకాకుండా, తయారీ దార్లకు ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు. దీనివల్ల పరోక్షంగా లక్షలాది మంది కార్మికులకు లబ్ధి కలుగుతుందన్నారు.లి పరిశ్రమలకు పెద్దపీట పూర్వం దేవతలు చేసే యజ్ఞాలను రాక్షసులు భగ్నం చేసినట్లు.గడిచిన అయిదేళ్లలో జగన్ హయాంలో అభివృద్ధి చెందిన చేనేత పరిశ్రమను గాలికొదిలేశారని మంత్రి మండిపడ్డారు. గతంలో టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్నింటిని నిలిపేసి, కేవలం నేతన్న హస్తం పథకం ఒక్కటే అమలు చేశారన్నారు. ఈ పథకం లబ్ధిదారుల ఎంపికలోనూ అనర్హులకు, వైసీపీ కార్యకర్తలకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారన్నారు. మరోసారి సీఎం చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు కావడం ద్వారా చేనేతకు భరోసా లభించిందన్నారు. 2014-19 నాటి పథకాలను మరోసారి అమలు చేయనున్నామని, నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకురానున్నామని మంత్రి వెల్లడించారు. దేశంలో ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యాపారులు నూతన టెక్స్ టైల్స్ పాలసీ ఎదురు చూస్తున్నారన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతిస్తోందన్నారు. అన్ని రకాల అనుమతులతో రాయితీలు కూడా చంద్రబాబు ప్రభుత్వం కల్పిస్తోందన్నారు .ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఆర్డీవో రాణి సుస్మిత, చేనేత, టెక్స్ టైల్స్ పార్కు అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడవ రోజు గ్రామాలలో ఘనంగా జరిగిన కనకదుర్గ అమ్మవారి స్వర్ణ కిరీటం
## గ్రామోత్సవం.బ్రహ్మరథం పట్టిన భక్తులు, మహిళలు.

**అక్షర విజేత, గోకవరం.**

దేవిచౌక్ శ్రీ కనకదుర్గమ్మ వారి నవరత్న ఖచిత స్వర్ణ కిరీటం గ్రామోత్సవం ఊరేగింపు మూడోవరోజు ఆయా గ్రామాలలో ఎంతో ఘనంగా జరిగింది. మండలంలోని తంటికొండ, గాదెలపాలెం, ఇటికాయల పల్లి, గోపాలపురం, దేవీపట్నం మండలం ఇందుకూరు పేట, ఇందుకూరు, ఫజీలాబాద్, కృషునిపాలెం, వెంకటపురం, రామన్నపాలెం, చిన్నారు రామాంజిపురం సెంటర్, రాజుపాలెం సెంటల్, ఆర్ అండ్ఆర్ కాలనీలోని 21వ రోడ్, డ్రైవర్స్ కాలనీలో అమ్మవారి స్వర్ణ కిరీటం గ్రామోత్సవం ఘనంగా జరిగింది. అమ్మవారి భక్తులు, విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు, స్వర్ణ కిరీటాన్ని శిరస్సుపై పెట్టుకుని గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో భక్తులు మహిళలు, చిన్నారులు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా హారతులు పట్టి అమ్మవారి స్వర్ణ కిరీటాన్ని కన్నులారా దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, అర్చకులు డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా నూకేశ్వర విజయ్ కళ్యాణ్, సుబ్రహ్మణ్యం, దాసరి ధర్మరాజు, గంధ్రెడ్డి సన్యాసి రావు, బొమ్మిరెడ్డి శ్రీనివాస రావు, మహిపాల దుర్గా రావు, మంగరౌతు పద్దరాజు, మందపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# హుండీల లెక్కింపు

**అక్షరవిజేత, శ్రీశైలం :**

శ్రీశైలక్షేత్రంలో గురువారం నిర్వహించిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికిరూ. 4,00,65,375/- నగదు రాబడిగా లభించింది. ఇందులో ఆలయ హుండీల ద్వారా రూ.3,86,82,321/-లు మరియు అన్నప్రసాద ఇతర హుండీల ద్వారా రూ.13,83,054/-లు మొత్తం రూ.4,00,65,375/-లు లభించాయి.ఆలయ హుండీల రాబడిని భక్తులు గత 35 రోజులలో అనక ఆగస్టు 22 నుంచి సెప్టెంబర్ 25 వరకు సమర్పించడం జరిగింది.అదేవిధంగా అన్నదానం హుండీ రాబడి మార్చి 12వ తేదీ నుంచి సెప్టెంబరు 25వ తేదీ వరకు సమర్పించడం జరిగింది. అదేవిధంగా 488 యుఎస్ఏ డాలర్లు, 12 - కువైట్స్ దినార్స్, 6000- ఉగాండా షిలింగ్స్. 30 యుకే పౌండ్సు, 60 సింగపూర్ డాలర్లు, 20 హంకాంగ్ డాలర్లు 10 ఈరోస్, 20 - మలేషియా రింగిట్స్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ ఆర్. రమణమ్మ, పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.





## తిరుమల విశిష్టతను కాపాడుకోవాలి జెపి రోడ్ వెంకన్న ఆలయంలో ప్రాయశ్చిత పూజలో పాల్గొన్న పులపర్తి....

**అక్షరవిజేత,భీమవరం:**

సనాతన ధర్మానికి హాని జరిగితే మౌనంగా ఉండటం మంచిది కాదని సనాతన ధర్మాన్ని రక్షించుకుని తిరు మల తిరుపతి పవిత్రతను కాపాడుకోవాలని పులపర్తి రామాంజనేయులు అన్నారు.బుధవారం భీమవరం జువ్వల పాలెం రోడ్డులోని శ్రీ పద్మావతి వేంకటేశ్వరస్వామి దేవస్థానం లో ప్రాయశ్చిత దీక్షా కార్యక్ర మాన్ని ఆయన నిర్వహిం చారు. ముందుగా ఆలయ అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలను నిర్వహించి శ్రీవేంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలకు ఎమ్మెల్యే అంజి బాబు పాలాభిషేకం చేశారు. తిరుమల లడ్డు కల్తీ హిందు వుల అందరి మనోభావాలను దెబ్బతీ సిందని పులపర్తి అన్నారు. ప్రాయశ్చిత దీక్షలో భాగంగా అక్టోబరు 1వ తేదీన ప్రతీ ఒక్కరు ఓం -తిరుపతి పవిత్రతను కాపాడు కోవాలని నమో నారాయణాయ: అనే మంత్రాన్ని బీమవరం ఎమ్మె ల్యే సామూహికంగా ఆలయా లు నిర్వహించాలని ఆయన అన్నారు . 2వ తేదీన నగర సంకీర్తన,3న ఆలయాల్లో భజన కార్యక్రమాలు జరుగు తాయని అన్నారు. ఆలయ ఇ.వో రుద్రరాజు గంగా శ్రీదేవి, ఛైర్మన్ మంతెన రామ్కుమార్ రాజు, టిడిపి రాష్ట్ర నాయకు డు కోళ్ల నాగేశ్వరరావు, జనసే న నాయకులు రవి, ఉపాధ్య క్షులు ప్రత్తి హరి, టిడిపి ఎక్స్ ప్రెసిడెంట్ గుసిడి సూరిబాబు వబిలిశెట్టి రామకృష్ణ, బంగా ర్రాజు, పొత్తూరి బాపిరాజు, యర్రంశెట్టి శివకృష్ణ, కత్తుల నీలేంద్ర, భాస్కరరావు, ముచ్చకర్ల శివ, కారుమూరి సత్యనారాయణ మూర్తి, యర్రంశెట్టి అప్పా రావు, లక్ష్మణ్, విజ్జురోతి రాఘ వులు, చిక్కాల వెంకటేశ్వ రరావు,వీర మహిళలు ఎస్. కల్పన, మీనాక్షి,పావని, చినిమిల్లి ప్రతిభ, పూర్ణిమ, నాయకులు కార్యకర్తలు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## తిరుమల విశిష్టతను కాపాడుకోవాలి జెపి రోడ్ వెంకన్న ఆలయంలో

# ప్రాయశ్చిత పూజలలో పాల్గొన్న పులపర్తి....

**అక్షరవిజేత,భీమవరం:**
సనాతన ధర్మానికి హాని జరిగితే మౌనంగా ఉండటం మంచిది కాదని సనాతన ధర్మాన్ని రక్షించుకుని తిరు మల తిరుపతి పవిత్రతను కాపాడుకోవాలని పులపర్తి రామాంజనేయులు అన్నారు.బుధవారం భీమవరం జువ్వల పాలెం రోడ్డులోని శ్రీ పద్మావతి వేంకటేశ్వరస్వామి దేవస్థానం లో ప్రాయశ్చిత దీక్షా కార్యక్ర మాన్ని ఆయన నిర్వహిం చారు. ముందుగా ఆలయ అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలను నిర్వహించి శ్రీవేంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలకు ఎమ్మెల్యే అంజి బాబు పాలాభిషేకం చేశారు. తిరుమల లడ్డు కల్తీ హిందు వుల అందరి మనోభావాలను దెబ్బతీ సిందని పులపర్తి అన్నారు. ప్రాయశ్చిత దీక్షలో భాగంగా అక్టోబరు 1వ తేదీన ప్రతీ ఒక్కరు ఓం -తిరుపతి పవిత్రతను కాపాడు కోవాలని నమో నారాయణాయ: అనే మంత్రాన్ని బీమవరం ఎమ్మెల్యే సామూహికంగా ఆలయా లు నిర్వహించాలని ఆయన అన్నారు . 2వ తేదీన నగర సంకీర్తన,3న ఆలయాల్లో భజన కార్యక్రమాలు జరుగు తాయని అన్నారు. ఆలయ ఇ.వో రుద్రరాజు గంగా శ్రీదేవి, చైర్మన్ మంతెన రామ్కుమార్ రాజు, టిడిపి రాష్ట్ర నాయకు డు కోళ్ల నాగేశ్వరరావు, జనసే న నాయకులు రవి, ఉపాధ్య క్షులు ప్రత్తి హరి, టిడిపి ఎక్స్ ప్రెసిడెంట్ గుసిడి సూరిబాబు వబిలిశెట్టి రామకృష్ణ, బంగా ర్రాజు, పొత్తూరి బాపిరాజు, యర్రంశెట్టి శివకృష్ణ, కత్తుల నీలేంద్ర, భాస్కరరావు, ముచ్చకర్ల శివ, కారుమూరి సత్యనారాయణ మూర్తి, యర్రంశెట్టి అప్పా రావు, లక్ష్మణ్, విజ్జురోతి రాఘ వులు, చిక్కాల వెంకటేశ్వ రరావు,వీర మహిళలు ఎస్. కల్పన, మీనాక్షి,పావని, చినిమిల్లి ప్రతిభ, పూర్ణిమ, నాయకులు కార్యకర్తలు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## ముఖ్యమంత్రిని కలిసిన ఏపీ ట్రై కార్ చైర్మన్ - బొరగం.



**అక్షర విజేత / బుట్టాయిగూడెం.**
ఇటీవల ప్రకటించిన నామినేటెడ్ పదవులలో తనను ఏపీ ట్రై కార్ చైర్మన్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు బొరగశ్రీనివాస్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్నాళ్లు తాను పార్టీకి చేసిన సేవలను గుర్తించి తనకు ఈ స్థానాన్ని ఇచ్చిందన్నారు. కష్టపడిన వారికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని , అందుకు ఉదాహరణ తానేనని గుర్తు చేశారు . ఒక్కసారి మాట ఇస్తే ఎన్ని ఇబ్బందులు ఎదురైనా , వెనక్కి తగ్గని వ్యక్తి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు . పార్టీ అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి , పార్టీకి మరియు పదవికి వన్నె తెస్తానని తెలిపారు. ఇన్నాళ్లు నా వెంట ఉండి ఈ స్థాయి కి తీసుకువచ్చిన కార్యకర్తల కృషిని మరువలేనని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో బొరగ శ్రీనివాస్ వెంట తెలుగుదేశం నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్త ఆలోచనలతో నూతన అంశాలు వెలుగులోకి తీసుకురావాలి....!

**అక్షరవిజేత,భీమవరం :**
కొత్త ఆలోచనలతో సాధన చేసి కొత్త అంశాలు వెలుగులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ విద్యార్థులకు ఐఐటి హైదరాబాద్ ప్రొఫెసర్ సిహెచ్ సుబ్రమణ్యం పేర్కొన్నారు. భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఇంజనీరింగ్ కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మొదటి సంవత్సరం విద్యార్థులకు " కాన్సెప్ట్ టు క్రియేషన్" అనే అంశంపై ఒక రోజు వర్క్ షాప్ నిర్వహిం చారు. కార్యక్రమానికి ఇంజనీరింగ్ కెమిస్ట్రీ హెడ్ డాక్టర్ పి భవాని అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఐఐటీ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ సుబ్రమణ్యం మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు కోర్ గ్రూపునకు సంబంధించి సివిల్, ఎలక్ట్రికల్ ,మెకానికల్ ఒకరినొకరు పరిశోధనా అంశాలపై చర్చించుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చును అన్నారు. ఇప్పుడు ప్రతి సబ్జెక్టు ఏఐతో ముడిపడి ఉందని విద్యార్థులు గమనించాలని సూచించారు. మొదటి సంవత్సరం స్థానికంగానూ ,రెండవ సంవత్సరం మూడవ సంవత్సరం ఇంటెన్షిప్పులు బయటకు వెళ్లి బాగా చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చునని ఆయన విద్యార్థులకు నొక్కి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఐఐటీలలో ఇంటెన్షిప్ చేస్తే వారికి కేంద్ర ప్రభుత్వం 15,000 రూపాయలు స్టైఫండ్ అంది స్తుందని దీనినీ ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చూసించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ ఆటోమొబైల్ ఉత్పత్తులన్నీ మల్టీ డిస్నినరితో బయటకు వస్తున్నాయని దీనిని విద్యార్థులు గమనించాలని సూచించారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ బి హెచ్ వి ఎస్ రామకృష్ణ మరాజు మాట్లాడుతూ మంచి ఇంటెన్షిప్ల చేసిన విద్యార్థిని విద్యార్థులు లక్షల వేతనంతో ఉద్యోగాలు సంపాదించు కుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఇంజనీరింగ్ కెమిస్ట్రీ హెడ్ డాక్టర్ పి భవాని మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ఇప్పటినుంచే చదువులో ఒక గమ్యాన్ని ఒక లక్ష్యాన్ని ఏ విధంగా నిర్దేశించుకోవాలో మేధావులు అందిస్తున్న సూచనలు ఆచరించి లక్ష సాధనలో విజయం సాధిం చాలని ఆమె సూచిం చారు. కార్యక్రమంలో డాక్టర్ వేణు రెడ్డి, డాక్టర్ డి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





## కష్టపడి పనిచేసేవారికి తెదేపాలో ఎప్పుడూ గుర్తింపు ఉంటుంది: ప్రత్తిపాటి

**నామినేటెడ్ పదవులు పొందిన పిల్లి మాణిక్యరావు, దామచర్ల సత్యకు ప్రత్తిపాటి శుభాకాంక్షలు**

**అక్షర విజేత చిలకలూరిపేట**
కష్టపడి పనిచేసే వారికి పార్టీలో ఎప్పుడూ మంచి గుర్తింపు ఉంటుందన్నారు మాజీమంత్రి, చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసిన నామినేటెడ్ పదవులే అందుకు నిదర్శనం అన్నారు. పార్టీ కోసం కష్టపడిన వారిని, పార్టీ కోసం త్యాగాలు చేసిన వారిని గుర్తు పెట్టుకుని మరీ ముఖ్యమంత్రి చంద్రబాబు అవకాశాలు కల్పించారని హర్షం వ్యక్త చేశారు. లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా నియమితులైన పిల్లి మాణిక్యరావు, ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ గా ఎంపికైన దామచర్ల సత్యనారాయణ(సత్య) గురువారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును చిలకలూరిపేటలో మర్యాదపూర్వకంగా కలిశారు. తొలి విడతలో నామినేటెడ్ పదవులు పొందిన వారిద్దరిని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ప్రత్తిపాటి మాతృమూర్తి చిన నారాయణమ్మ చిత్రపటం వద్ద పిల్లి మాణిక్యరావు, దామచర్ల సత్య పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఈ దఫాలో పదవులు రాని వారు నిరాశపడాల్సిన పని లేదని, త్వరలోనే మరిన్ని నామినేటెడ్ పోస్టులు భర్తీ ఉంటందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. పార్టీ కోసం పనిచేసుకుంటూ వెళ్తే గుర్తింపు, పదవులు వాటంతట అవే వరిస్తాయని, అందుకు కావాల్సిన వ్యవస్థను కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు తీర్చిదిద్దారన్నారు. కష్టపడిన ప్రతిఒక్కరికి అవకాశాలు లభించేలే చేయడంలో సీనియర్లుగా తమపై కూడా గురుతర బాధ్యత ఉందన్నారు.







## ఏలూరుపాడు అంబేద్కర్ ఫ్లెక్సీ వివాదం పై స్పందించని ప్రభుత్వం...

## గవర్నర్ వెంటనే స్పందించి రఘురామకృష్ణ రాజుని సస్పెండ్ చేయాలి...

# జేపీసీ దళిత నాయకులు డిమాండ్...

**అక్షరవిజేత,భీమవరం:**
భీమవరం అంబేద్కర్ చౌక్ వద్ద దళిత జేఏసీ నాయకులు పండు అశోక్ కుమార్ సార ధ్యంలో నిరసన తెలియ జేసి నారు గత కొన్ని రోజులు క్రితం ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణం రాజు అనుచితంగా ప్రవర్తించి అంబేద్కర్ చిత్రపటాన్ని కర్ర ఊపి చింపి వేసి అంబేద్కర్ చిత్రపటాన్ని తొక్కించిన సందర్భంలో సదరు పార్టీ వారు కేరింతలతో అంబేద్కర్ ని అవమాన పరిచిన సందర్భంగా అంబేద్కర్ అభిమానులు ఆయనపై రిపోర్ట్ ఇవ్వగా ఇంతవరకు ఎటువంటి కేసు కట్టకుండా పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారు తన రాజకీయ పలుకుబడి ఉపయోగించి కేసు కట్టకుండా నీరు కారుస్తున్నారని ఇక్కడికి వచ్చిన అంబేద్కర్ అభిమానులు నినాదాలు ఇచ్చినారు తప్పకుండా 24 గంటల్లో పోలీసు డిపార్ట్మెంట్ తాత్పర్యం చేస్తే అంబేద్కర్ అభిమానులు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని సదర్ నాయకులు తెలిపినారు ఈ కార్యక్రమంలో కోనా జోసెఫ్ గుమ్మాపు సూర్య వరప్రసాద్ కాటం స్టాండ్లీ రాజు గంట సుందర్ కుమార్ జాతీయ దళిత నాయకులు కోరం ముసలయ్య బిరుదు గడ్డ రమేష్ బాబు సోడదాసి గంగయ్య బడుగు బాలకృష్ణ ఇది రవికుమార్,ధనరాజు గాలి సామ్రాజ్యం నందమూరి ప్రకాశం బేతాళ కమలాకర్, దాసరి.పురుషోత్తం,సత్యవేణి పేయ్యల పరశురాములు అంబటి ఆనంద్ కుమార్ కొరపాటి.వీరస్వామి ,నాతి శ్రీనివాసరావు, దేవ రాజేష్ జల్లి శ్రీనివాస్, కొండేటి.లాజరు ఇంజేటి.కుమార్ స్వామి, గాతల.సందీప్ తదితరులు పాల్గొన్నారు



# జనసేన పార్టీలో చేరిన వైసీపీ కీలక నేతలు మాజీ మంత్రి బాలినేని

# శ్రీనివాస రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సామినేని

**ఉదయభాను, కిలారి రోశయ్య చేరిక విజయనగరం జిల్లా నుంచి వైసీపీ నేతలు అవనపు విక్రమ్ దంపతులు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన జనసేన పార్టీ అధ్యక్షులు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**









అక్షరవిజేత, ఎన్టీఆర్ ప్రతినిధి : వైసీపీలో కీలకంగా పని చేసిన పలువురు నేతలు గురువారం సాయంత్రం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరారు. ప్రకాశం జిల్లా వైసీపీ నేత, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి, ప్రభుత్వ మాజీ విప్, జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య, విజయనగరం జిల్లాకు చెందిన వైసీపీ యువజన విభాగం అవనపు విక్రమ్, ఉమ్మడి విజయనగరం జిల్లా డి.సి.ఎం.ఎస్. చైర్పర్సన్ అవనపు భావన పార్టీలో చేరారు. ఒంగోలుకు చెందిన వ్యాపారవేత్త కంది రవిశంకర్, నెల్లూరుకు చెందిన సినీ నిర్మాత చిట్టమూరు ప్రవీణ్ కుమార్ రెడ్డి పార్టీలో చేరారు. వీరందరికీ పవన్ కళ్యాణ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు.పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, పల్లె పల్లెకు జనసేన పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ సూచించారు. పార్టీ కార్యాలయం బయట కృష్ణా, గుంటూరు, ప్రకాశం, విజయనగరం జిల్లాల నుంచి భారీగా వచ్చిన కార్యకర్తలకు పవన్ కళ్యాణ్ కార్యాలయం వెలుపలకు వచ్చ వాళ్ళకి అభివాదం చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు భారీ గజమాలతో పవన్ కళ్యాణ్ ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు పిడుగు హరిప్రసాద్ తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, టిడ్కో చైర్మన్, పార్టీ కాక్ట్ మేనేజ్మెంట్ కమిటీ హెడ్ వేములపాటి అజయకుమార్, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ కన్వీనర్ కళ్యాణం శివ శ్రీనివాస్, పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, కృష్ణా జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ, పార్టీ నేతలు చిల్లపల్లి శ్రీనివాస్, అక్కల గాంధీ, అమ్మిశెట్టి వాసు మండలి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవుడా జగన్ కిబుద్ధి నువ్వు. మమ్మల్ని క్షమించు. జనసేన పార్టీ తిరుపతి అనూష







అక్షరవిజేత, ఎన్టీఆర్ జిల్లా, ప్రతినిధి : జగన్ చేసిన అపచారానికి పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకి మద్దతుగా ఈ రోజున విజయవాడ పశ్చిమ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకురాలు తిరుపతి అనూష ఆధ్వర్యంలో గొల్లపూడి పప్పుల మార్కెట్లో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచి మెట్లకీ పసుపు, కుంకుమ తో బొట్లు పెట్టి ధ్వజా స్తంభం దగ్గర పూజ చేసిన అనంతరం తిరుపతి అనూష మాట్లాడుతూ జగన్ చేసిన పాపం ఊరికినే పోదు, జగన్ నువ్వు ని బ్యాచ్ తిరుమల కొండ మీద అనేక రకాల వ్యాపారాలకి అడ్డాగా మార్చుకున్నారు. దాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం నువ్వు తిరుమల కి కలినడకన వస్తానంటూ చెప్పటమే అందుకు నిదర్శనం నువ్వు నీ భార్య గత ఐదు సంవత్సరాలలో ఏరోజైనా హిందూ ఆలయానికి వెళ్లారా. ఎలక్షన్స్ వస్తున్న రెండు నెలల ముందు రెండు కోట్ల రూపాయలు ప్రజల డబ్బుతో మీ ఇంట్లో గుడి సెట్టింగ్ వేయించుకోలేద. నీ మతాన్ని నువ్వు ఆరాధించుకో కానీ పక్కన మతాలని గౌరవించలని ఇంగిత జ్ఞానం కూడా నీకు లేదా ప్రజా ప్రతినిధి వై ఉండి అదేవిధంగా గత ఐదు సంవత్సరాలలో ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ని పరిపాలించి అనేక మత గొడవలను ప్రోత్సహించి, అనేక హిందూ ఆలయాలను ధ్వంసం చేసి, అనేక దేవతామూర్తులని ధ్వంసం చేసి, రదాలను తగలబెట్టి పైశాచిక ఆనందం పొందిన నువ్వు ఈ రోజున తిరుమల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది అన్నారు. నువ్వు తిరుమల వెళతాన అనటం వెనుక ఆంతర్యమేమిటో ప్రజలకు చెప్పాలి గొడవలు చేయాలని ముఖ్య ఉద్దేశంతోనే నువ్వు తిరపతి వెళతాను అన్నవా.మా పవన్ కళ్యాణ్ ని చూసైనా బుద్ధి తెచ్చుకో ఆయన మతాన్ని ఆయన ఆరాధిస్తారు పక్కవారి మతాలని గౌరవిస్తారు. తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రచార కమిటీ విజయవాడ ప్రధాన కార్యదర్శి తిరుపతి సురేష్ నాయకులు తులసి మురళి, ముద్రబోయిన దేవకి, మంతాపురం రాజేష్, కురాకుల సురేష్, దాసి రామ్మోహన్, పసుపులేటి నాగకృష్ణ, సాయి కోక, దుర్గా, స్రవంతి,పర్వీన్, ప్రకాష్, అనిల్, భాగ్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రేపే( శనివారం)శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు.







అక్షర విజేత కోటనందూరు.మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం, పి కొట్టాం గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం వైఎస్ఆర్సిపి పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ లగుడు శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమనకు మాజీ మంత్రి దాడిశెట్టి రాజా, సీనియర్ నాయకులు యనమల కృష్ణుడు వస్తున్నారని మండలంలో ఉన్న కార్యకర్తలు, అభిమానులు, నాయకులు అందరూ హాజరై కార్యక్రమం జయప్రదం చేయాలని తెలియజేశారు.

**పేదరికం లేని రాష్ట్రమే చంద్రబాబు, పవన్‌కల్యాణ్ కల: ప్రత్తిపాటి స్వర్ణాంధ్ర 2047 గోడపత్రికలు ఆవిష్కరించిన**

## ప్రత్తిపాటి పుల్లారావు

అక్షర విజేత చిలకలూరిపేట

నవ్యాంధ్రప్రదేశ్‌ను పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కల అన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. జగన్‌రెడ్డి అరాచకాల నుంచి బయటపడ్డామనే సంతోషంలో ఉన్న సామాన్యులను కష్టం ఎరగని స్వర్ణాంధ్రప్రదేశ్ వైపు నడిపించడమే తమ కూటమిప్రభుత్వం ధ్యేయమన్నారు. చిలకలూరిపేట ఆర్యవైశ్య కల్యాణ మండపంలో స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికకు సంబంధించిన గోడపత్రికలను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆవిష్కరించారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర-2047విజన్‌పై ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన ఇకపై రాష్ట్రంలో ఎవరూ... ఎక్కడా ఇబ్బందులు లేవు, ఎవరికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి పనికి రాజకీయ నాయకుల దగ్గరకు వెళ్లాల్సిన అవసరం లేదని, చట్టప్రకారం చేయదగిన పనుల్ని అధికారులు చేసే పరిస్థితి కూటమిప్రభుత్వం కల్పించిందన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా 100 రోజుల్లో నే ఎన్నో అద్భుతాలు చేశారని, సూపర్‌సిక్స్ హామీల్నీ తప్పనిసరిగా అమలుచేస్తామని తెలిపారు. జగన్‌రెడ్డి రూ.వెయ్యి పింఛన్ పెంచడానికి ఐదేళ్లు పట్టిందని, మిగతా రూ.3 వేలు కూడా తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు పెంచారన్నారు. జగన్ ప్రభుత్వానికి, కూటమి పాలనకు మధ్య వ్యత్యాసం ఇదేనన్నారు. సీఎంగా చంద్రబాబు చేసిన తొలి 5 సంతకాలతోనే రాష్ట్రం దశ మారిందన్నారు. వికసిత్ భారత్-2047కు ప్రణాళిక సిద్ధం చేస్తున్న నేపథ్యంలో స్వర్ణాంధ్ర దార్శినిక పత్రం విడుదలకు సీఎం చంద్రబాబు చొరవ చూపుతున్నారని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి 2047 నాటికి వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రపంచంలో భారత్‌ను ఆర్థికంగా బలోపేతమైన దేశంగా తీర్చిదిద్దాలని ప్రధాని మోదీ, ఇక్కడేమో ఏపీని స్వర్ణాంధ్రగా రూపొందించాలని సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. దీంట్లో భాగంగా ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించే కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. జీవన ప్రమాణాల పెంపు, సుస్థిర, పర్యావరణ అనుకూల వృద్ధి, యువతకు ఉద్యోగ, ఉపాధిఅవకాశాలు, భావి నైపుణ్యాలు, శ్రామికశక్తికి ప్రోత్సాహం, పాలన మెరుగుపై ప్రజలు ఆలోచనలు పంచుకోవాలని కోరారు. అభివృద్ధి ఫలాలన్ని ప్రజలకే దక్కాలని, పేదల కష్టాలు పోవాలి, పేదరికం లేని రాష్ట్రంగా, కుటుంబంగా తయారుచేయాలన్నదే చంద్రబాబు, పవన్‌కల్యాణ్ కల అని వెల్లడించారు. జిల్లా, సబ్ డివిజన్ కేంద్రాల్లోనే 2, 3అన్న క్యాంటీన్లు ఉన్నాయని, రాష్ట్రంలో 3 అన్న క్యాంటీన్లు ఉన్న నియోజక వర్గం చిలకలూరిపేట అని తెలిపారు. అవినీతి మంత్రులు పోయారని, సామాజిక మాధ్యమాల్లో మాత్రం తనతో రాజీ చేసుకున్నట్లు దుర్మార్గులు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. చిలకలూరిపేటలో ఎంత మంచివారు ఉన్నారో అంత దుర్మార్గులు కూడా ఉన్నారన్నారు. వైసీపీ వారు చేస్తున్నారా? లేక మా పార్టీ వారు చేస్తున్నారా? సిగ్గులజ్జ లేనివారు చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. అవినీతి చేసిన వారితో ఎవరైనా రాజీ పడతారా అని ప్రశ్నించారు. చిలకలూరిపేటను విడదల కుటుంబం సర్వనాశనం చేసిందని, సర్వం అవినీతి మయం చేశారని ఎద్దేవా చేశారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా మిగిలిపోయారని, రెండోసారి పోటీకి కూడా రాలేదన్నారు. ఒక మంత్రిగా ఉండి రెండోసారి పోటీ చేసేందుకు ఆమెకు ఆ పార్టీ అధినేత చిలకలూరిపేట సీటు కూడా ఇవ్వలేదన్నారు. ఐదేళ్లుగా రాష్ట్రం, చిలకలూరిపేట అభివృద్ధికి నోచుకోలేదని, జగన్‌రెడ్డి పుణ్యమా అని ఐదేళ్లు వెనుకబడి పోయామన్నారు. ఈ ప్రభుత్వంలో దోపిడీ జరగడానికి వీల్లేదన్నారు. 2047 నాటికి దేశంలో ఏపీ నంబర్ వన్ స్థానంలో ఉండాలని కోరుకున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అని గర్వంగా చెబుతున్నానన్నారు. పిల్లలకు మంచి ఉన్నతమైన భవిష్యత్తు ఇవ్వాలనే ముందు చూపున్న నాయకుడు ఈ దేశానికి, రాష్ట్రానికి అవసరమని ప్రజలంతా ఆలోచించాలని చంద్రబాబు కోరుకుంటున్నారని తెలిపారు.

